

# చేతిలోని గీతలు

**అప్పాజీ**

శాయిబాబావీధి చివరి పెద్ద ఇల్లు పాపయ్యశాస్త్రులుగారిది. గణితశాస్త్రంలో అందెవేసిన హస్తం కనుక ఆ చుట్టు ప్రక్కల పిల్లలంతా శాస్త్రులగారింటి చుట్టూచేరి లెక్కలు చెప్పించుకుని నెల కింతని ముట్ట చెపుతుండేవారు. ఖచ్చితంగా ఇంత ఇస్తేనేకాని వీల్లేదనే రకం కాదు పాపయ్యగారు. ఎవరితాహతుకు తగ్గట్టు వారిస్తే అదే చాలు ననుకునే బాపతు. శాస్త్రిగారి భార్య కామేశ్వరమ్మ. ఉత్తమురాలు—సర్వకాల సర్వావస్థలయందు భగవద్భక్తి. భర్తకు పరిచర్యలు—ఇంటిలో చేరిన పిల్లలను తన పిల్లలుగా భావించి చూడటము—అంతటి కరుణామయి కామేశ్వరమ్మలో ఏదో నిరాశాభావం ఎప్పుడూ కనిపిస్తూనే వుంటుంది. అంత వయసొచ్చినా తనకడుపున ఒక్కకాయ కాయలేదే అనే చింతన. భగవంతుని అనుగ్రహానికి పాత్రురాలను కాలేక పోయాననే బాధ పడుతూనే వుంటుంది. ఉదయమూ సాయంత్రమూ తన ఇంటిలో లెక్కలు చెప్పించుకునేందుకు చేరిన పిల్లల్ని తన పిల్లలుగానే భావించుకుని తృప్తిపడుతుండేది. వాళ్లకు దాహానికి నీళ్లివ్వటములోను అమ్మా నాన్నా బాగున్నారా బాబూ అని అడగటములోను అక్కయ్యకు పురుడొచ్చిందా బాబూ, అని అడగటములోను. నాన్నకు బాగులేదన్నావు ఇప్పుడు నయమేకదూ అని కుశల ప్రశ్నలు వేయుటములోనూ ఎంతో ఆత్మీయానందం పొందేది.

'పిల్లల పరీక్షలైపోయాయి-ఇవాళతో సరి—రేపటినుంచి కొన్నాళ్లు రారు కామేశ్వరీ.'

ఎడారిలో ఏదిక్కూలేక ఒంటరిగా విడువబడ్డ అనాథశిశువులా ఏడుపుముఖంపెట్టింది. అది భర్త గ్రహించాడు.

'సాయంత్రం పిల్లలందరూ ఇక్కడే భోంచేస్తారు. బియ్యం దంపటము పప్పు రుబ్బటము ఇట్లాంటివి నరసమ్మకు అప్పచెప్పు—మనపనంటే కళ్లకద్దుకుని చేస్తుంది.'

'అలాగే నండీ!' అంది. తన పెళ్లి రోజున భోజనాలు, అక్కకూతురు బాలసారె వాటి విందులు గుర్తుకు తెచ్చుకుని పసిపిల్లలా నవ్వుకుంది. అందరు పిల్లలకూ ఆప్యాయంగా వడ్డించటము, అదికావాలిది కావాలని అడిగించుకోవటము ఇట్లాంటి దృశ్యాల్ని తలంచుకుంటూ సాయంత్రానికి కావలసిన సామాన్లను ఓప్రక్కగా తీసి నరసమ్మను పిలిచింది.

నరసమ్మ ఆవులకూ గేదెలకూ కుడితి పెడుతోంది. వాటిమీద అక్కడక్కడ వాలుతూన్న జోరీగలను అతి చాకచక్యంగా చరిచి చంపుతోంది. తడిగడ్డితో అక్కడక్క డంటుకున్న పేడను మట్టిని ఊడ బెరుకుతోంది. మళ్లీ నరసమ్మా అన్న పిలుపువిని శాస్త్రులగారి మేడమీదికి తలెత్తి చూసింది.

'నిన్నే నరసమ్మా పిలుస్తున్నాను' అని సుప్రభాతంలాంటి నవ్వునవ్వింది కామేశ్వరమ్మ.

'ఆపని అయేక ఓమారిలా రావాలి'

'అలాగేనండీ!' అంది నరసమ్మ. కామేశ్వరమ్మ గారి దగ్గరగా కూర్చుని కబుర్లు చెప్పటమంటే మహాసరదా నరసమ్మకు. అందుకని ఇంటిపనంతా పనిమనిషి సీతమ్మ

కప్పుచెప్పి బట్టలు మార్చుకొని వెళ్ళింది.

'రానరసమ్మా రా! పిలవగానే మాట కొట్టేయకుండా వచ్చావు. ఇంటిపనంతా అయిందా?

'మా యజమానిపనోళ్ళ కెల్నాడండీ— తెల్లోరే వొండికేరేజి కట్నాను. సీతమ్మ ఆవులపనీ గేదెలపనీ చూసుకుంటాది. అందుకనే తమరు పిలవంగానే ఒచ్చేసినాను'

'ఏంలేదు నరసమ్మా! అయ్యగారి దగ్గరకు లెక్కలు నేర్చుకుందుకు వస్తున్న పిల్లలు పరీక్షలైపోవటంచేత రేపట్నుండీ రారు. అందుకని ఇవాళ సాయంత్రం వాళ్ళందరకూ ఇక్కడే భోజనమని అయ్యగారూ నేనూ కూడబలుక్కున్నాము'

'అయ్యగోరిమాట అమ్మగోరి మాట ఒకటేనమ్మా!'

'మరి నీయజమానిమాట నీమాటా?

నరసమ్మ ఏమీఅనలేదు. జాలిగాక్రింది వేలనుచూస్తూ బొటనవ్రేలితో నిస్పృహగా రాస్తోంది. అందులో ఏదో బాధుంది. అప్పుడు కాకపోయినా ఎప్పుడైనా అడిగి తెలిసికోవాలనుకుంది కామేరమ్మ.

'బియ్యం కాస్త చేసిపెట్టి పప్పు రుబ్బిచ్చావంటే చాలు—అన్నిపనులూ త్వర త్వరగా కానిస్తాను'

'అలాగేనమ్మా! మీ పనంటే కళ్ళకద్దుకుసేస్తాను' అని బియ్యంచేసింది. పప్పు రుబ్బింది. పెరటిలోని కనకాంబరాలనుతీసి మాలగాకట్టి చిన్నికృష్ణుని విగ్రహానికి వేసింది.

'వెన్నకృష్ణుడెంత ముద్దుగా వున్నాడో చూడు నరసమ్మా!'

నరసమ్మ కామేశ్వరమ్మవైపు చిన్న కృష్ణునివైపు చూసింది. మాతృమూర్తులం కాలేకపోయామే అన్న మూగబాధ ఇరువురిలోనూ గోచరించింది.

'నాకు లేకపోయినా నీవైనా ఆ అదృష్టానికి నోచుకో నరసమ్మా!' అని దీవించింది కామేశ్వరమ్మ. ఆ దీవెనను తృప్తిగా అందుకుని నరసమ్మ మేడదిగి ఇంటికి వెళ్ళింది. కామేశ్వరమ్మ మధ్యాహ్నం మూడుగంటలకు వంట కార్యక్రమంలో పడ్డది. గారెలు, పాయసం, అన్నం, పప్పు పులుసు, కూరచేసింది. చీర మార్చుకుని చిన్నికృష్ణుని చెంతనున్న పూలమాలల జడముడిలో పెట్టుకుని మడత కుర్చీమీద నడుంవాల్చి భర్తకోసరం పిల్లలకోసరము ఎదురుచూపులు చూస్తోంది. భర్తకన్న ముందు గోపీఅన్న కుర్రాడు వచ్చాడు. అమ్మగారూ అని పిలిచిన గోపీని 'లోనికి రాబాబూ' అని పిలిచింది.

'మాష్టరుగారు రాలేదండీ?'

'వచ్చే వేళయింది బాబూ! అలా కుర్చీమీద కూర్చో!... పాఠాలన్నీ బాగా చదివావు కదూ! ప్రశ్న పత్రాల్ని అర్థం చేసుకుని మరీ రాశావుకదూ! తప్పక పాసవుతావు బాబూ!'

'అంతా భగవంతునిదయ అమ్మగారూ! దీనికి తోడు అయ్యగారి అభిమానమూ దీవెనలూ వుండనే వున్నాయి—అవే మాకు శ్రీరామరక్ష.'

ఎంతో ముచ్చటగా వున్న గోపీని తనివి తీర చూస్తోంది.

'పరీక్షలైపోయింతర్వాత ఇక్కడే వుంటారా? లేక ఏదైనా వూరు సెలవుల్లో వెళతారా అమ్మగారూ!'

'ఇక్కడే వుంటాం బాబూ!'

'మా నాన్నగారు సెలవుల్లో కూడ అయ్యగారి దగ్గర లెక్కలు ఇంగ్లీషు అన్నీ నేర్చుకోమన్నారండీ! డబ్బంతా ముందుగానే ఇచ్చేస్తానన్నారు.'

కామేశ్వరమ్మ సంతోషాని కంతులేదు.

'నిజంగా సెలవుల్లోకూడ రెండు పూటలూ వస్తుంటావుకదు బాబూ! నిజంగానేకదూ?' అని గోపీని హృదయాని కద్దుకుంది. 'మీరు రెండు పూటలూ వస్తున్నారు— ఇల్లెంతో సందడిగావుంది. రేపటినుండీ రారేమో అని మనసులో ఒకటేదిగులు' గోపీ చెక్కిలిమీద కామేశ్వరమ్మ జాలిగా జారవిడిచిన కన్నీటి బిందువులు పడి తళతళ మెరుస్తున్నాయి. కాసేపటిలో తన అమాయకత్వానికి తానే సిగ్గుపడి కన్నీరు తుడుచుకుంది.

'బాబూ! గోపీ! నే ఏడ్చినట్టు ఎవరికీ చెప్పకు— అయ్యగారు వింటే మరీ బాధపడతారు. రా! పైని నిల్చుని తక్కిన పిల్లలు వస్తున్నారేమో చూద్దాం' అని డాబాకు ఆనివున్న వసారాలో వచ్చి నిల్చున్నారు. పిల్లలందరూ ప్రోగై తన ఇంటికి వస్తున్నారు. ముచ్చటముడి సవరించుకుంటున్న నరసమ్మను సహాయానికి రమ్మని కామేశ్వరమ్మ గొంతెత్తి పిలిచింది. వచ్చేస్తున్నా నన్నట్టుగా నవ్వుతూ తలూపింది నరసమ్మ.


'సీతమ్మా! ఇంటిపనంతా చూసుకో! నేను శాస్తులగోరింటి కెల్తాన్నాను.' అని నరసమ్మ చకచకబట్ట మార్చుకుని మేడ ఎక్కింది. పిల్లలందరూ ఉత్సాహంగా మేడమీదికి వచ్చారు. రావటమే తడవు చేతికి అందుతున్న కొబ్బరి ఆకుల్ని తీసి చుట్టలుగాచుట్టి ఊదటం మొదలు పెట్టారు. కొందరు దొంగాటలాడుతున్నారు. కొందరు మంచినీళ్ళు కావాలని అడుగుతున్నారు.

'భోజనానికి ముందు అలా గెంటి మంచినీళ్ళు త్రాగితే ఏం భోంచేస్తారు బాబూ? కాసేపు కూర్చుని బాగా పాడే వాళ్ళెవరైనా వుంటే పాడండి!' అంది కామేశ్వరమ్మ. ఆవిడట్లా అడక్కపోతే పాడేవారేమోగాని అడగ్గానే ఎవరూ పాడుతామని సాహసించి ముందుకు రాలేక పోయారు: ఇంతలో సీపయ్య శాస్త్రులు గారు మేడమెట్లెక్కి వచ్చారు. పిల్లలందరూ వినయంగా లేచి నిల్చున్నారు. అప్పుడే కొబ్బరాకులమీదుగా వస్తున్న చంద్రుడ్ని, ఎదురుగా అందరు పిల్లల తల్లిగా ఎంతో హుందాగా నిల్చున్న భార్య కామేశ్వరమ్మను చూశారు. శాస్త్రిగారి మనసు ఆనందంతో నిండిపోయింది. పిల్లలవెనుక నక్కి ముసిముసి నవ్వులు నవ్వుతోంది నరసమ్మ.

'నరసమ్మా! నువ్వుకూడ పిల్లల వడ్డన దగ్గర సహాయంచేయి. త్వరగా అన్నిపనులూ తెముల్చుకోవచ్చు'

పిల్లలందరూ కుండీదగ్గర కాళ్ళు చేతులు కడుక్కున్నారు. చల్లని వెన్నెలమధ్య పార్వతీ పరమేశ్వరులవంటి దంపతుల ఆదరణ మధ్య ఆ పిల్లలందరూ భోజనం చేశారు. తుడవటము విస్తళ్ళు ఎత్తటము మున్నగు పనుల్ని నరసమ్మ చురుకుగా కానిచ్చింది. రెండు కేరేజ్‌లనిండా అన్నమదీ పట్టుకుని మేడదిగి ఇంటికి వెళ్ళింది. భర్తనూ సీతమ్మనూ ఒకేచోట చూసిన నరసమ్మ తనకండ్లను తాను నమ్మలేక పోయింది. తానేదో అగాధంలో దిగజారి పోతున్నానని భయపడింది. భర్త పరాయి పొత్తయి తన మనుగడకేదో తీరని విఘాతం కలుగుతుందని అదరిపోయింది. మెల్లగా చిలిపి దగ్గు దగ్గింది. మల్లయ్య, సీతమ్మ

పండిత డి. గోపాలాచార్యులవారి
బాలప్రాశ
బిడ్డలకు
రుచికరమైన టానిక్కు
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
100 జి. ఎన్. రోడ్, మద్రాసు 17

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టర్

ప్రపంచ ఖ్యాతి పొందిన "నేషనల్ డీలక్స్" 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలసరి వాయిదాలపై రు. 10/- వంతున చెల్లించి పొందండి. ప్రతి గ్రామానికి, నగరానికి పంపబడును వివరములకు
Music&Sound(A S V P W M-10)
P. B 1576, Delhi-6.

తరచుగా మూత్రం విసర్జిస్తున్నారా!

తరచుగా మూత్ర విసర్జన ఒక ప్రమాదకరమైన వ్యాధి ఇది రోజురోజుకు వ్యాధిగ్రస్తునిపై తన ప్రభావం చూపి, మృత్యుముఖానికి దారి చేస్తుంది.

ఈ వ్యాధిచే బాధపడు వారు అధికదాహము, ఆకలి, శరీరమంతా పోట్లు, శారీరక మానసిక కార్యములందు అశ్రద్ధ, దినదినమునకు బలహీనులగుట, దురదలు, చర్మ వ్యాధులు, కాలేయ మాంద్యము బలహీనమైన మూత్ర పిండములు సరిగా లేని మూత్రకోశము కలిగి వుందురు. ఈ వ్యాధిని అశ్రద్ధ చేసినయెడల కీళ్ల వాతము, చూపుమాంద్యము, నిద్ర లేకుండుట, అతిపాతము, రాచకురుపులు, శారీరక మానసిక బలహీనత, అలసట, నిస్త్రాణ, నరముల బలహీనత సంభవించును.

ఈ వ్యాధితో బాధపడువారు మాకు వ్రాయగోరదగినది మేము "ఉచిత వైద్య సలహా" యిచ్చి, ఈ ప్రమాదకరమైన వ్యాధినుండి ఇన్‌జక్షనులు ఉపవాసములు లేక కఠిన ఆహార నియమములు లేకుండా విముక్తి పొందుటకు సహాయపడెదము

BARRYS REMEDIES LABORATORIES (AP)
10, [illegible] Square, Calcutta-16

# చేతిలోని గీతలు

అదిరిపోయి చెరో ప్రక్కకూ తప్పుకున్నారు. లోనికి కేరేజీలను తీసుకెళ్ళి పెట్టింది. ఇద్దర్నీ తినమనిచెప్పి 'అమ్మగారు నన్నక్కడే తినమన్నారు. ఎల్లాస్తాను— తొరగారానా? కాసేపాలిసం చేసీదా?' అంది.

మల్లయ్య ఏమీ అనలేకపోయాడు. కాలు కాలినపిల్లిలా ఇటునటు తిరగటం మొదలు పెట్టాడు. నరసమ్మ మళ్ళీ కామేశ్వరమ్మ గారి మేడమీదికి బయలుదేరింది.

'జడుపెందుకూ! నామీద మనుసయిందని సెప్పు! జడిస్తే జడుపే! నరసమ్మకు భయపడి నన్నన్నేయం సెయ్యకు మల్లయ్య మావా!' అని గట్టిగా కౌగిలించుకుంది. ఆ కౌగిలిలో కరగిపోయిన మల్లయ్య నరసమ్మకు దొరికిపోయాంకదా అన్నభయంతో సీతమ్మను ముద్దు పెట్టుకున్నాడు.

నరసమ్మ దిగులుగా మేడమీదికి వచ్చింది. మునుపటి ఉత్సాహం లేదు. ఏదో పోగొట్టుకున్నదానిలా వుంది.

'ఏం నరసమ్మా! అన్నం తిన్నావా? మల్లయ్యకూ సీతమ్మకూ పెట్టావా? వెంటనే తిరిగొచ్చావేం? ఇంతసేపూ ఇక్కడే వుండిపోయావని కోప్పడ్డాడా మల్లయ్య? వాకేమైనా సహాయం చేశావని విసుక్కున్నాడా!' ప్రశ్నలవర్షం కురిపించింది కామేశ్వరమ్మ ఏమిలేదన్నట్టు అడ్డంగా తలూపింది. కండ్లవరకూ వస్తున్న ఏడుపుని బలవంతంగా ఆపుకుంటోంది. త్వరగా చేయి కడుక్కుని కామేశ్వరమ్మ 'నరసమ్మా! అలా చేయికడుక్కుని కూర్చో! ఇంతో అంతో భోంచేసి మరీ వెళ్ళాలి. ఇందరం భోంచేశామా? నువ్వాకల్తో వుండటం నాకిష్టంలేదు. తర్వాత అన్ని విషయాలూ మాట్లాడుకుందామ'ని బలవంతంగా భోజనం పెట్టింది.

నరసమ్మ బాధతో గుటకలువేస్తూ నాలుగు మెతుకులు మ్రింగింది. అప్పటికే ఆలస్యం కావటంచేత తర్వాత మాట్లాడుకోవచ్చునని నరసమ్మను పంపించింది కామేశ్వరమ్మ. డాబాకు ముందుగానున్న వరండాలో శాస్త్రులుగారు భగవంతుని కీర్తిస్తూ శ్లోకాలు చదువుకుంటున్నారు. భార్య తాంబూలం తీసుకువెళ్ళిచ్చింది. అందుకుంటూ శాస్త్రులుగారు 'నరసమ్మ విచారంగావుంది. దానిక్కారణం వాళ్ళింట్లో ఏదో గొడవల్లై వుంటాయి. అవి తెలుసుకుని మనం తీర్చేదేమీలేదు. రెక్కించి అడిగి దానిమనసు కష్టపెట్టటంకన్న ఊరుకోవటమంత ఉత్తమం లేదు. మనం చేసేదంతా ఒకటేవుంది. వాళ్ళు సుఖంగా ఏ కలతలూ లేకుండా నాలుగు కాలాలపాటు బ్రతకాలని భగవంతుడ్ని ప్రార్థించటమే మన పని' అన్నారు.

కామేశ్వరమ్మ ఏమీ అనలేదు. భర్త ఏం చెప్పినా తూచి చెప్తారు. అందుకని ఆయన మాట అక్షరాలా పాటించి తీరుతుంది...

నరసమ్మ కామేశ్వరమ్మ గారింటికి వస్తూ పోతూనే వుంది. కాని మునుపటి ఉత్సాహం లేదు. కామేశ్వరమ్మగారడిగితే తనబాధ చెప్పుకుందామని నరసమ్మ ఎప్పటికప్పుడే అనుకుని, అడగందెందుకని వూరుకుంటోంది. అడుగుదామనుకుని భర్తమాట జవదాటలేకపోతోంది కామేశ్వరమ్మ.

పక్షంరోజులు మెల్లగా జారిపోయాయి. ఆదివారం కావటంచేత మల్లయ్య ఇంటి దగ్గరే వున్నాడు. నరసమ్మ ముఖం తప్పించుకుని మల్లయ్య సీతమ్మ తిరుగుతున్నారు. నరసమ్మ కాస్త దూరమవగానే వాళ్ళిద్దరి హృదయాలు దగ్గరవుతున్నాయి.

కామేశ్వరమ్మ వంట చేస్తోంది. శాస్త్రిగారు గోపీకి లెక్కలు ఇంగ్లీషు చెపుతున్నారు. ఇంతలో మల్లయ్య మేడమీదికి కత్తి పట్టుకువచ్చి శాస్త్రిగారికి నమస్కారం చేశాడు.

'రా, మల్లయ్యా రా! కొబ్బరికాయలు తీసెయ్యటానికేనా? డాబా గట్టుమీది నుంచి సులువుగా ఎక్కి తీసెయ్య వచ్చును కుంటాను ఏదైనా నీ పీలు చూసుకుని మరీ ఎక్కు' అన్నారు.

'ఇది మొదటి తూరా బాబూ నాకు? ఎన్నిసార్లు తియ్యలేదు? గోడకు దెబ్బతగలకుండా కాయలు దించేస్తా!'

మల్లయ్య కాయలు తీసేపనిలో వున్నాడు. శాస్త్రిగారు గోపీచేతిని తదేకదృష్టితో చూశారు.

'గోపీ! లెక్కలు తక్కిన పాఠాలు చక్కగా చదవవోయ్! నీ చేతిలోని గీతలు బ్రహ్మాండంగా వున్నాయి... పెద్ద ఇంజనీరు వౌతావు.'

గోపీకి తిరిగి ఏం చెప్పాలో తెలీక

విడియవడుతూ కామేశ్వరమ్మగారి వైపు చూశాడు.

'తప్పక పెద్దవాడ వౌతావు నాయనా! అయ్యగారు చెప్పినట్టు బాగా చదువుకోవాలి— మంచి ఉద్యోగం చెయ్యాలి... తెలిసిందా?' అన్నారు కామేశ్వరమ్మగారు.

కాయలు తీస్తున్న మల్లయ్య కత్తి మార్చుకుంటూ తన చేతిలోని గీతల్ని చూసుకున్నాడు ఆ గీతల్లోని రహస్యాన్ని శాస్త్రిగారిద్వారా తెలిసికోవాలనుకున్నాడు. కాయలు దించటమైంది.

'గోపికి ఒక సీళ్ళకొబ్బరి చెక్కెయ్యవోయ్!'

'ఒకటేంటి బాబూ! మూడు — మీ ముగ్గురికీ మూడు' అని చకచక మూడు కాయలు చెక్కి అక్కడ పెట్టాడు.

'నీ వంతుకి ఆరుకాయలు తీసికోవోయ్! మూడు ముదురుకాయలు చెక్కి ఇవాళ ఆదివారంగా, త్రినాథవ్రతం చెయ్యి — మిక్కిన సీళ్ళకాయల్ని మీరు ముగ్గురూ తీసికోండి.'

త్రినాథుల పేరు చెప్పగానే మల్లయ్య రెండుచేతులూ ఎత్తి దండం పెట్టాడు. మళ్ళీ తానడగాలనుకున్న చేతిలోని గీతలు గుర్తుకు వచ్చాయి.

'బాబూ! సిన్న మనివి.'

'అడుగు మల్లన్నా! అడుగు నా దగ్గర మొహమాటం దేనికి?'

'సిన్నబాబు సెయ్యిసూసి సెప్పినారే! నా సేతిలోని గీతలుసూసి జరగబోయేది సెప్పండి.'

'ఓ! అదా?...ఇలా వచ్చికూర్చో!'

మల్లయ్య కూర్చున్నాడు. రెండు చేతుల్నీ పరీక్షించి చూశారు. ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ భార్యవైపు దీనంగా చూశారు. అంత బలమైన మనిషి మల్లయ్యకు కంపన పుట్టింది. నుదుటిమీద చెమటబిందువు లప్పటికప్పుడే పుట్టుకొచ్చాయి

'నామీద నీకు నమ్మకముందా మల్లయ్యా?'

'సర్వం తెలిసినోళ్ళు తమరు సెప్పింది అచ్చరాలా జరుగుతాది— నా నౌకిరీ వూడిపోవల్సింది గదటండీ! పదిపేజీల దరకాస్తు రాసిచ్చింది తమరే కదటండీ! నాకు మూడుపూటల్లా జరిగిపోతున్నా, నరసమ్మకూ నాకూ రెండ్రోజుల కొక తూర్నైనా పిలిసి ఏదో పెసాదం పెడతండ్రు గదటండీ! ఇదంతా తమరి మంచి గాదటండీ?'

దీర్ఘంగా శ్వాస విడిచారు శాస్త్రిగారు.

'ఇలాంటి విషయాలు అందరకూ తెలియటం మంచిదిగాదు — నేనూ మా ఆవిడకు చెప్పను. నువ్వుకూడ ఇంట్లో చెప్పకూడదు...సరేనా?' అన్నారు నెమ్మదిగా.

'సరే బాబూ! దేవుడుసాక్షి'

'అలా ప్రక్కగదిలోనికి రా!' అని మల్లయ్యను తోసుకువెళ్లారు. ఏ దుర్వార్త చెపుతారో అని మల్లయ్య వేయిదేవుళ్ళకు మ్రొక్కుతున్నాడు. మల్లయ్య భుజంమీద చేయివేశారు శాస్త్రిగారు. చెప్పదలచిందేదో దాచకుండా చెప్పండి బాబూ, అన్నట్టు దీనంగా ముఖం పెట్టాడు.

'మల్లయ్యా! ఎలా చెప్పాలో అర్థం కావటంలేదు. కాని చెప్పాలి. ఏం చేస్తాం? విధి లిఖితము—ఎవరేం చేస్తారు? చిలకా గోరింకల్లా వున్నారు మీరు. సంవత్సరం తిరక్కుండానే నరసమ్మ చనిపోతుందనే భయం నీ చేతిలోని రేఖలు చూడగానే కలిగింది మల్లయ్యా!'

మల్లయ్య అదిరిపోయాడు. చిన్నకుర్రాడిలా ఏడుపుముఖం పెట్టాడు.

'నా చేతిలో చేయిపెట్టి నాకు బాస చెయ్యాలి.'

మల్లయ్య శాస్త్రిగారి చేతిలో చేయి వేశాడు.

'ఎన్నాళ్ళున్నా ఎవరికైనా చావు తప్పదు మల్లయ్యా! ఆ రోజుమాత్రం ఎవ్వరూ తప్పించుకోలేరు. రాజాలు సామాన్యులు పేదవారు అందరూ ఆఖరుకు మట్టిలో కలిసిపోవలసిన వాళ్ళే.'


మల్లయ్య వింటున్నాడు.

'కాకిలాగ చిరకాలం బ్రతికేకన్న ఒక్క సంవత్సరంపాటు చాలు స్వర్గలోకంలాంటి బ్రతుకు—తర్వాత చచ్చినా పరవాలేదు ... అయినా ఈ రేఖలు చూడు మల్లయ్యా! తల్లి గర్భవతి అయితే తల్లి ప్రమాదం నుంచి తప్పుకుంటుందని చెపుతున్నాయి. అయితే అయింది. లేకపోతే లేదు. కాని చనిపోయే ఈ స్వల్పకాలంలో నరసమ్మను అత్యంత ప్రేమతో చూడు. తర్వాత మీ ఇద్దరి అదృష్టమూను.'

మల్లయ్యచేతిలో బాబు ఆడుకుంటున్న దృశ్యం కనుపించింది. తల్లినయానూ మాడు అన్న హుందాతోను సహజ గర్వంతోనూ నరసమ్మ కనుపించింది. తన ఇంటిని ఆనందోత్సాహంతో ముంచెత్తే బాబును తలంచుకున్న కొద్దీ మల్లయ్య శరీరం గగుర్పొడిచింది.

'అలాగే బాబూ!' అని శాస్త్రిగారి చేతిని గట్టిగా పట్టుకున్నాడు మల్లయ్య.

'నీ శరీరపు ప్రతి అణువులోనూ ప్రేమ ప్రజ్వరిల్లుతోంది మల్లయ్యా! ... చూడు — ఆ ఎదురుగావున్న వెంకటేశ్వరునికి దండంపెట్టు' అన్నారు.



ఇద్దరూ భక్తి ప్రాశస్త్యంతో వందనం చేశారు.

ఎక్కడో గుడిగంటలు మ్రోగినట్లు యుంది.

విజయం తథ్యమన్న అచంచల ధైర్యంతో వచ్చిన కొబ్బరి బోండాలను భుజాన వేసుకుని మల్లయ్య మేడదిగి క్రిందికి పోతున్నాడు మేడమీదినుంచి శాస్త్రిగారు కామేశ్వరమ్మ చూస్తున్నారు.

వెళ్ళుతూనే నరసమ్మను పిలిచాడు ఆప్యాయంగా మల్లయ్య. లోన రగులుతున్న కోపంతో మల్లయ్యవైపు చుర చుర చూసుకుంటూ వచ్చింది. మల్లయ్య వెన్నెల లాంటి నవ్వునవ్వి దగ్గరకు పిలిచాడు. ఇటు నటు చూపి నరసమ్మ దగ్గరకు వెళ్ళింది.

'నీళ్ళకొబ్బరి బోండాంలు పంతులుగో ఇచ్చినారు' అంటూ కత్తితో పైని చీల్చి త్వరగమంటూ ఇచ్చాడు.

'ముందు నువ్వు తాగు'

'అలాగే! నువ్వుకూడ తాగు'

'మనిద్దరికే ?...సీతమ్మకో ?' అంది నరసమ్మ.

'మనిద్దరిమధ్య దెందుకు ? మనిద్దరం తాగేక దానికో కాయ తీసికెళ్లు'

మల్లయ్య నరసమ్మ ఒకరినొకరు ఓర చూపులు చూసుకుంటూ కాయల్లోని నీళ్లను త్రాగుతున్నారు. కొద్దిగా కానిచ్చి మల్లయ్య తన కాయను నరసమ్మకిచ్చి భార్య దగ్గరున్న కాయను తాను తీసికుని 'ఎంగిలైపోయినవి — తాగొద్దు మావా!' అంటున్నా వినిపించుకోకుండా గడ గడ త్రాగాడు మేడమీద బట్టలు ఆరవేసుకుంటున్న కామేశ్వరమ్మను చూపి నరసమ్మ సిగ్గుపడి లోనకు జారుకుంది.

మల్లయ్య మిగిలిన నీళ్ళకాయనుకోసి సీతమ్మను తీసికోమన్నాడు. మిగిలిన ముదురుకాయల్ని చీల్చి ఇంట్లో పెట్టాడు

'సాయంత్రం సత్యనారాయణ స్వామివారి వ్రతం చేద్దాం — రామునాయుడు కొడుకుని పుస్తకం చదవటానికి పిలుద్దాం' అన్నాడు.

నరసమ్మకు అంతు చిక్కటము లేదు, భర్తలో కలిగిన యీ హఠాత్పరిణామానికి గల కారణమేమిటా అని. అంతా భగవంతుని దయని లోన సంతోషిస్తోంది.


గీరుకోకండి!

చర్మవ్యాధులకు వాడండి.

ఎగ్జిమా, రింగ్‌వార్మ్, స్కేబీస్ మున్నగు చర్మ వ్యాధుల నుండి మీకు త్వరగా, నిరపాయంగా, పూర్తి నివారణము లభించును.

అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్




తయారుచేయువారు: అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు.



FDSADL995TE

మీ ప్రియమైన సిరిటోన్ - సులభమైన పోటీ




మీ యొక్క లక్కీ-ప్రైజు గెలుచుటకు పైనుదహరించిన మా పోటీకి ఎంట్రీ ఫారములు పంపినారా? పంపకపోతే, మీ దగ్గరలోనున్న సిరిటోన్ డీలరువద్దకు వెళ్ళి ఎంట్రీ ఫారములు తీసుకుని పూర్తిచేసి యీరోజునే మాకు పంపండి.

ముగింపు తేది 30-4-69



'ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి,' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము — సం॥


మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాత్
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL 327 TEL

ట్రాన్సిస్టర్‌ను నెలసరి రు. 10/—ల వాయిదాలమీద పొందండి



ప్రపంచప్రసిద్ధమైన సరికొత్త జపాన్ మాడెల్ గ్యారంటీ ఇవ్వబడిన "వరల్డ్ వాయిస్". 3 బాండ్స్, ప్రపంచమంతా వినదగినది. అద్భుతమైన లైట్‌లాంప్‌తో. ప్రతి గ్రామమునకు పిటీకి పంపవచ్చును. వ్రాయండి:
WRITE YOUR LETTER TODAY
ALLWORLD AGENCY
KALYANPURA
DELHI-6

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
మా ప్రఖ్యాత ఆయుర్వేద మందుతో తెల్ల మచ్చల వ్యాధి గలవారు మరియు ఇతర విధములైన చర్మ వ్యాధులు గలవారు పూర్తిగా బాగుపడిరి యేడు దినములలో మచ్చలరంగు మారడం ప్రారంభించి, అటుపైన త్వరలోనే పూర్తిగా బాగు అయిపోవును ఒక సీసా మందు ఉచితం నకిలీలను శ్రద్ధగా గుర్తించి, జాగ్రత్త పడండి. ఒక దఫా ప్రయత్నించి చూడండి.
Elegent Treatment Centre (B)
P O Katri Sarai (Gaya)


# చేతిలోని గీతలు

గొడ్లచావిడిలో సీతమ్మ పని చేసుకుంటోంది.

లోన మల్లయ్యా నరసమ్మ వున్నారు. దగ్గరసా పిలిచి నరసమ్మను ముద్దుపెట్టుకుంటూ చేతిలోని గీతల్ని చూశాడు. శాస్త్రులుగారు చెప్పిన గీతలన్నీ వున్నాయి. తప్పక నరసమ్మ గర్భవతి ఔతుంది. దాని ప్రాణానికే అపాయమూ వుండదని నరసమ్మను మరోసారి ముద్దుపెట్టుకున్నాడు. నరసమ్మ సిగ్గుతో ముడుచుకుపోయింది.

సాయంత్రం త్వరగా వ్రతం కానిచ్చారు. భోజనంచేసి అలా పట్టణంలోనికి సర్కస్ చూట్టానికి బయలుదేరారు.

'సీతమ్మో!' అంది నరసమ్మ.

'ఎవురో ఒకరు ఇంటికాడుండాలి నరసమ్మా! లేకపోతే ఎపుడైనా కన్నమెయ్యగల్డు' అని తప్పించుకుని నరసమ్మలో బయలుదేరి వెళ్ళాడు...

రోజులు త్వరితగతిని జారిపోతున్నాయి. వసంతకాలం వచ్చింది. చెట్లన్నీ పచ్చగా కనులపండువుగా కనుపిస్తున్నాయి. కోయిలమ్మలు కమ్మని పాటలు వినిపిస్తున్నాయి. శాస్త్రిగారు దీవెనలు కురిపిస్తున్నారు. కామేశ్వరమ్మ ఫలహారం పచ్చళ్ళు ఆవకాయ పసందైన కూరలు చవి చూపిస్తున్నారు నరసమ్మ తాను తల్లిని కాబోతున్నాననే సహజమైన సిగ్గుతోనూ అదో రకమైన అమాయకత్వంతోనూ తిరుగుతోంది. మల్లయ్య ఆనందానికంతులేదు. తనలో తానే పాడుకుంటాడు నవ్వుకుంటాడు కోయిలమ్మ పాడగానే బాబే తనను పిలుస్తున్నట్టు ఉలికిపడతాడు.

భార్యనూ తన ప్రతిబింబమైన బాబున్న చోటునూ చూశాడు. సిగ్గులొలికే చిరునవ్వుకు సొల్లుపడ్డ బుగ్గల్ని తనివితీర చూస్తూ మల్లయ్య "యీ రెండింటిలో ఒకేలు ముట్టుకో" అన్నాడు.

నరసమ్మ ముట్టుకుంది.

"ఛా! ఆడదానివి — ఆడపిల్ల కావాలంటావు — నాకు బాబు కావాలి— యీ యేలు బాబుది" అన్నాడు.

"ఉండు—శాస్త్రుల్ల గోర్నడిగొస్తాను. ఆబాబు సేతిలోని గీర లిట్టాగు సూస్తే సాలు ఏంపిల్లో పిల్లాడో సెప్పేస్తారు" అనుకుంటూ వెళ్ళాడు.

"రా! మల్లయ్యా! రా! అట్టా కూర్చో— నరసమ్మకు ఏమైనా తినాలనుంటే చెప్పమను. అమ్మగారు చేసి పెడతారు.'

'యేరుగా సెప్పాలా బాబూ! రోజు అమ్మగోరూ ఏదో ఒక రుసి సూపిస్తానే వుండారు. అదిక్కడికి రాందే అమ్మగోరే కూసుపోదుగదటండీ!'

శాస్త్రిగారు నవ్వుకున్నారు.

మల్లయ్య కుడిచేతినీ ఎడమచేతినీ విప్పాడు. శాస్త్రులగారిదగ్గర పెట్టాడు.

"మగాడో ఆడపిల్లో నా సేతిలోని గీతల్ని సూసి సెప్పండి బాబూ!"

"నాకెట్లా తెలుస్తుంది మల్లయ్యా! నేనేం జ్యోతిష్కుడ్నా ఏం?"

"అట్టాగంటారేం బాబూ! పోయి నేడు అడగ్గానే నాసెయ్యి సూసి సెప్పినారు కదు బాబూ!...... ఒక్కచ్చరం పొల్లుపోకండా జరిగింది గదటండీ!"

శాస్త్రిగారు అదోలా ముఖం పెట్టారు.

"ఓ!—అల్లప్పుడు చెప్పిందా? అదంతా వూరికే సరదాగా చెప్పాను మల్లయ్యా!"

'సరదాకి సెప్పారా?'

"ఆఁ—సరదాకే! నరసమ్మను నువ్వగ్నిసాక్షిగా పెండ్లాడావు కదూ! ఎంతో అన్యోన్యంగా వుండవలసినవాళ్ళు రోజురోజుకూ మీ ఇద్దరు విడిపోతున్నట్టు యీ మేడ మీదినుంచి చూసి పసికట్టాను. సీతమ్మకు చేరువై నరసమ్మకు దూరమై పోతావని చిన్న సాకు చెప్పాను. దానివల్ల నీ ఇల్లు స్వర్గమైంది. లేకపోతే నువ్వీ పాటికి సీతమ్మ మైకంలో పడి నరసమ్మను ఏలుకునేవాడివి కాదు ఇట్లాంటి విషయాలు ఎన్నోచోట్ల జరుగుతుంటాయి. అందుకని నేను ఏ అంతస్థులోవుండనీ పొరుగువాడిగా నా ధర్మాన్ని నేను నిర్వర్తించాను" అన్నారు.

మల్లయ్య ఆనందానికంతులేదు

దీపావళి జ్యోతుల్లా కండ్లు మెరిశాయి!

తనకు చక్కనిమార్గం చూపిన శాస్త్రిగారి కాళ్ళమీద సాష్టాంగపడాడు.

"సుపుత్ర ప్రాప్తిరస్తు" అని శాస్త్రిగారు, అప్పుడే వచ్చిన కామేశ్వరమ్మగారు మనసులో మల్లయ్యను నరసమ్మను దీవించారు.